
# టైమ్స్
E-Magazine from T-SAT NETWORK

ఫిబ్రవరి 2026

Vol. VIII, Issue 11




JAN 28
## Lala Lajpat Rai
Jayanthi








ఎస్‌సిఈఆర్‌టి: ఫుల్‌బ్రైట్ ఫెలోషిప్స్ ఫర్ టీచర్స్ దిశానిర్దేశ కార్యక్రమం








స్ఫూర్తి: కూచిపూడి డ్యాన్సర్ సుమేధా జోషితో ముఖాముఖి




టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..




టి-సాట్ గతవారం ప్రసార విశేషాలు మళ్ళీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

T-SAT
# టైమ్స్
E-Magazine from T-SAT NETWORK



TSAT.TV
JANUARY 2026
Vol. VIII, Issue 11
http:softnet.telangana.gov.in

## ఇ-మ్యాగజైన్




భారత స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరులలో లాలా లజపతి రాయ్ ప్రముఖులు. నేను మరణించవచ్చు, కాని నానుండి వెలువడే ప్రతి నెత్తురు చుక్క నుండి లక్షలాది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవిస్తారని నిరసనలలో గాయపడిన రాయ్ అనడం ఆయనకే చెల్లుతుందేమో? లాహోరులో విద్యాభ్యాసం చేస్తున్నప్పుడే స్వామి దయానంద్ సరస్వతి హిందూ సంస్కరణవాద ఉద్యమం ద్వారా ప్రభావితమైన వ్యక్తి. స్వదేశీ ఉద్యమాన్ని, ఆర్య సమాజాన్ని, అతివాద రాజకీయాలను సమన్వయపరచిన భారత జాతీయ అగ్రనాయకులలో ఒకరు. 1928లో యునైటెడ్ కింగ్‌డమ్ భారతదేశంలోని రాజకీయ పరిస్థితులను నివేదించడానికి సర్ జాన్ సైమన్ నేతృత్వంలో ఏర్పాటైన సైమన్ కమీషన్ కు నిరసనగా దేశవ్యాప్తంగా నిరసనలు వెలువెత్తాయి. ఈ నేపథ్యంలో కమీషన్ 30 అక్టోబర్ 1928న లాహోర్‌ను సందర్శించినప్పుడు, దానికి నిరసనగా లజపత్ రాయ్ ఒక మార్చ్‌కు నాయకత్వం వహించి "సైమన్ గో బ్యాక్" అనే నినాదాన్ని ఇచ్చాడు. అంతేకాదు "పంజాబ్ కేసరి" గా పేరు గడించాడు. మితవాద సిద్ధాంతాన్ని విడనాడిన తీవ్ర జాతీయవాదులలో ఈయన ప్రముఖుడు. లాలా లజపతి రాయ్ 161వ జయంతిని జరుపుకుంటున్న సందర్భంగా మనమంతా రాయ్ యొక్క ఆశయాలను, కలలను నిజం చేయడానికి కృషి చేద్దాం.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- ఫుల్ బ్రైట్ ఫెలోషిప్స్ ఫర్ టీచర్స్ దిశా నిర్దేశ కార్యక్రమం
- స్ఫూర్తి: కూచిపూడి డ్యాన్సర్ సుమేధా జోషి తో ముఖాముఖి
- తెలంగాణ ఎప్‌సెట్ 2026 కామన్ ఎంట్రన్స్ టెస్ట్: శిక్షణా పాఠాలు
- పోలీస్ కానిస్టేబుల్ (జిడి) పోటీ పరీక్షలపై టి-సాట్ శిక్షణ
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ క్లాసులు
- కరంట్ అఫైర్స్: తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్—డిశంబర్ 2025
- దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగాల నోటిఫికేషన్ వివరాలు
- ఆరోగ్యమిత్ర: ఆస్తమా, అలర్జీ, గురక సమస్యలపై అవగాహన
- రైతుమిత్ర: రైతు ఉత్పత్తిదారుల సంఘాలు - లాభాలు
- చరిత్రలో ఈ రోజు: ఈ వారం తేదీల ప్రముఖ్యతలు


### ఎస్‌సిఈఆర్‌టి: ఫుల్ బ్రైట్ ఫెలోషిప్స్ ఫర్ టీచర్స్ దిశా నిర్దేశ కార్యక్రమం




ఫుల్ బ్రైట్ టీచింగ్ ఎక్సలెన్స్ అండ్ అచీవ్మెంట్ అండ్ ఫుల్ బ్రైట్ ఇంటర్నేషనల్ టీచర్స్ అవార్డ్స్ ఫెలోషిప్ అనేవి అంతర్జాతీయ స్థాయిలో ఉపాధ్యాయులకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పురస్కారాలు. ఇందులో ఎంపికైన ఉపాధ్యాయులకు అంతర్జతీయ స్థాయిలో చక్కటి అవకాశాలను కల్పిస్తాయి. ప్రపంచ వ్యాప్తంగా 75 దేశాల నుండి ఎంపికయ్యే సెకండరీ స్కూల్ టీచర్స్ లో భాగంగా మన తెలంగాణ రాష్ట్రం నుండి ఇంతవరకు 10 మంది టీచర్స్ అవకాశాన్ని దక్కించుకున్నారు. అయితే ఉపాధ్యాయులలో మరింత అవగాహన కల్పించేందుకు ఎస్‌సిఈఆర్‌టి, టి-సాట్ సంయుక్తంగా ఫుల్ బ్రైట్ ఫెలోషిప్స్ ఫర్ టీచర్స్ అనే అంశంపై దిశా నిర్దేశం చేయడానికి ప్రత్యక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని 2016లో ఫుల్ బ్రైట్ స్కాలర్, ఎస్‌సిఈఆర్‌టి ఫ్యాకల్టీ వి. పద్మ ప్రియ వివరించారు. అలాగే ఇంతవరకు ఫుల్ బ్రైట్ స్కాలర్షిప్ కు ఎంపికైన ఎస్. సంక్రాంతి, ఆశా రాణి, పి. వినయధర్ రాజు, బి. అశోక్ రెడ్డి, ఎ. పద్మ, టి. నీహారిక లు నెహ్రూ-ఫుల్ బ్రైట్ ఫెలోషిప్ స్కాలర్షిప్ దరఖాస్తు ప్రక్రియ, ఉపాధ్యాయులకు కావలసిన అర్హతలు, నైపుణ్యాలు మొదలైన విషయాలను సమగ్రంగా వివరించారు.

### SCERT

ఫుల్ బ్రైట్ టీచింగ్ ఎక్సలెన్స్ అండ్ అచీవ్మెంట్ అండ్ ఫుల్ బ్రైట్ ఇంటర్నేషనల్ టీచర్స్ అవార్డ్స్ ఫెలోషిప్ అనేవి అంతర్జాతీయ...

Continued on page 02

### TG EAPCET

జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో తెలంగాణాలో నిర్వహించబడుతున్న ఇంజనీరింగ్, అగ్రిక...

Continued on page 03

### GENREAL STUDIES

"జ్ఞానం" వివిధ అంశాలకు సంబంధించిన భావనల సమితి. సంస్కారాన్ని పెంచుతూ బుద్ధిని వృద్ధి చేసే విద్య నేటి సమాజ...

Continued on Page 05

### AROGYAMITHRA

ఆధునిక కాలంలో పెరుగుతున్న వాతావరణం, మారుతున్న జీవన విధానం ద్వారా అలర్జీ, ఆస్తమా, గురక సమస్యలు రోజురోజుకు...

Continued on page 09

### RAITHUMITHRA

ఎఫ్. పి. ఓ ద్వారా పొందే ప్రయోజనాల గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డా. బి. రాజ మధు శేఖర్ ఈ వారం టి - సాట్ నెట్వర్క్...

Continued on page 11

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## స్ఫూర్తి: కూచిపూడి డ్యాన్సర్ సుమేధా జోషి తో ముఖాముఖి




తన మాతృమూర్తికి కలగా మిగిలిపోయిన కూచిపూడి డ్యాన్సర్ కళను తాను పూర్తి చేశానని నందీ అవార్డు గ్రహీత, కూచిపూడి డ్యాన్సర్ సుమేధా జోషి అన్నారు. స్ఫూర్తి కార్యక్రమంలో సుమేధా జోషి మాట్లాడుతూ కూచిపూడి డ్యాన్స్ నేర్చుకుంటున్న సమయంలో ఆసక్తితో కళాకారిణిగా రూపాంతరం చెందానని, తన భర్త ప్రోత్సాహంతో ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. పదవ తరగతి చదువుతున్నప్పుడే సర్టిఫికేట్ కోర్సు పూర్తి చేశానని, డిగ్రీలో డిప్లొమా, తరువాత మాస్టర్స్ ఇన్ డ్యాన్స్ చేశానని అన్నారు. తన వివాహం అయిన తరువాత 2019 లో శ్రీకర కూచిపూడి ఆర్ట్స్ అకాడమీని స్థాపించానని అన్నారు. 2011లో గిన్నిస్ బుక్ ఆఫ్ వర్ల్డ్ రికార్డు సాధించడం తన జీవితంలో మరపురాని ఘట్టంగా పేర్కొంటారు సుమేధా జోషి. తాను ప్రదర్శించిన డ్యాన్స్ కార్యక్రమాలలో మోహినీ భస్మాసుర డ్యాన్స్ బాలే తనకు పేరు తెచ్చిపెట్టిందని అన్నారు. .


## చరిత్రలో ఈ రోజు జనవరి 26

- ఆస్ట్రేలియా జాతీయ దినోత్సవం
- అంతర్జాతీయ కస్టమ్స్ రోజు
- హిందీ యూనియన్ యొక్క అధికారిక భాషగా మారింది – 1965
- జార్జ్ హబాష్ మరణం (పాపులర్ ఫ్రంట్ ఫర్ లిబరేషన్ ఆఫ్ పాలస్తీనా వ్యవస్థాపకుడు) – 2008
- ముంబైలో మొట్టమొదటి మోనోరైల్ యొక్క ట్రయల్ రన్ జరిగింది – 2010
- రాణి గైడిన్లియు పుట్టినరోజు (నాగ ఫ్రీడమ్ ఫైటర్) – 1915
- గుజరాత్‌లోని భుజ్‌లో భూకంపం – 2001
- భగవత్ దయాల్ జన్మదినం (హర్యానా మొదటి ముఖ్యమంత్రి) – 1918
- భారత సుప్రీం కోర్టు పనిచెయ్యడం మొదలుపెట్టింది – 1950
- ప్రముఖ తెలుగు సినిమా నటుడు రవితేజ పుట్టినరోజు – 1968
- తెలుగు సినిమా నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు మరణం – 2010

"అభ్యసనం అనేది పునర్బలనం చెందిన ఆచరణవలన ప్రవర్తనా రీతిలో ఏర్పడే దాదాపు శాశ్వతమైన మార్పు" – డిసెకో అండ్ క్రాఫర్డ్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## తెలంగాణ ఎప్‌సెట్ 2026 కామన్ ఎంట్రన్స్ టెస్ట్: శిక్షణా పాఠాలు




జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో తెలంగాణాలో నిర్వహించబడుతున్న ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ టెస్ట్ కోసం పోటీ పడుతున్న ఔత్సాహిక అభ్యర్థులను ఉద్దేశించి టి-సాట్ శిక్షణా కార్యక్రమాలను ప్రసారం చేస్తోంది. నిపుణ ఛానల్ లో రాత్రి ఏడు నుండి తొమ్మిది గంటల వరకు, విద్య ఛానల్ లో ఉదయం ఏడు గంటల నుండి తొమ్మిది గంటల వరకు ప్రసారం చేస్తున్న అవగాహన తరగతులు అభ్యర్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయనడంలో సందేహం లేదు. గతవారం నిపుణ ఛానల్ లో మ్యాథ్స్ 1 లో లోకస్ అండ్ ఛేంజ ఆఫ్ యాక్సెస్, ఎలిప్స్, ఫిజిక్స్ లో హీట్ పై నమూనా ప్రశ్నలు, హ్యూమన్ ఐ అండ్ కలర్ ఫుల్ వర్ల్డ్, ఎలక్ట్రిక్ కరంట్ అంశాలు ప్రసారమయ్యాయి. విద్య ఛానల్ లో మ్యాథ్స్ 2లో మోడల్ నమూనా ప్రశ్నలను ఉదహరిస్తూ లెక్కలను సాధించగా, కెమిస్ట్రీలో కార్బన్ అండ్ ఇట్స్ కాంపౌండ్స్ ఐదు భాగాలను, పెర్సెంటేజ్ కాంపోజిషన్ అంశాన్ని సమగ్రంగా నిపుణులు బోధించారు.

## పోలీస్ కానిస్టేబుల్ (జిడి) పోటీ పరీక్షలపై టి-సాట్ శిక్షణ

స్టాఫ్ సెలెక్షన్ కమీషన్ నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ జిడి పోటీ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని టి-సాట్ అవగాహన తరగతులను ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. గత వారం ప్రసారం చేసిన కార్యక్రమాలలో జనరల్ ఇంగ్లీష్ సబ్జెక్టులో ఒన్ వర్డ్ సబ్స్టిట్యూషన్స్, రూట్ వర్డ్స్, సినానిమ్స్ అండ్ ఏంటోనిమ్స్, పేరా జంబుల్స్, రీడింగ్ కాంప్రహెన్సన్ పాఠాలు నిపుణులు బోధించారు. జనరల్ నాలెడ్జ్ లో భాగంగా కంట్రీస్ క్యాపిటల్స్ అండ్ కరెన్సీ, వర్ల్డ హెరిటేజ్ సైట్స్, టైగర్ రిజర్వ్స్ ఇన్ ఇండియా, సార్క్, బ్రిక్స్ కంట్రీస్ ప్రసారమయ్యాయి. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో టాబ్యులర్ అండ్ లైన్ గ్రాఫ్స్, సింప్లిఫికేషన్ బోడ్మాస్, సిమిలారిటీస్ అండ్ డిఫరెన్సెస్, స్పేషియల్ విజువలైజేషన్ పాఠాలను నిపుణులు బోధించారు. స్టాటిస్టిక్స్ లో ప్రోబబిలిటీ, రాండమ్ వేరియబుల్స్, డిస్ట్రిబ్యూషన్ ఫంక్షన్స్, రిగ్రెసన్ పాఠ్యాంశాలను సమగ్రంగా వివరించారు.



## STAFF SELECTION COMMISSION

| |
|---|
| SSC GD \| Competitive General English - Idioms And Phrases (PART-2) \| T-SAT |
| SSC GD \| International Relations - BRICS \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Line & Bar Graphs \| T-SAT |
| SSC GD \| Statistics - Probability (Part-1) \| T-SAT |
| SSC GD \| Competitive General English - One Word Substitutions (PART-1) \| T-SAT |
| SSC GD \| International Relations - SAARC \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Tabular & Line Graphs \| T-SAT |
| SSC GD \| Statistics - Probability (Part-2) \| T-SAT |
| SSC GD \| Competitive General English - One Word Substitutions (PART-2) \| T-SAT |
| SSC GD \| General Knowledge - International Organisations And HeadQuaters \| T-SAT |

"వ్యక్తిలో అభివృద్ధిని చేకూర్చు లేదా వ్యక్తి ప్రవర్తనలో మార్పుతెచ్చే ఏ ప్రక్రియనైనా అభ్యసనం అనవచ్చు" - ఉడ్ వర్త్



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## STAFF SELECTION COMMISSION

| |
|---|
| SSC GD \| Competitive General English - Conjunction \| T-SAT |
| SSC GD \| International Relations : Other Countries (INDIA - UK) \| T-SAT |
| SSC GD\| Quantitative Aptitude :Triangles & It's Various Kinds of Centres - Bisector & Incentre (P-3) |
| SSC GD \| Statistics - Introduction to Statistics (Part-3) \| T-SAT |
| SSC GD \| Competitive General English - Articles \| T-SAT |
| SSC GD \| International Relations : UNO and its organs (P-1) \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Triangles & It's Various Kinds of Centres - Median & Centroid (P-4) |
| SSC GD \| Statistics - Measures Of Central Tendency (Part-1) \| T-SAT |
| SSC GD \| Competitive General English - Verb Agreement \| T-SAT |
| SSC GD \| International Relations : UNO and its Organs (Part - 2) \| T-SAT |
| SSC GD \| Q.A - Triangles & It's Various Kinds of Centres - Altitude & Orthocentre (P-5) |
| SSC GD \| Statistics - Measures Of Central Tendency (Part-2) \| T-SAT |
| SSC GD \| Competitive General English - Fill In The Blanks (Part-1) \| T-SAT |
| SSC GD \| International Relations : UNO and its Organs (Part - 3) \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Geometry - Lines , Angles & Polygons (Part-1) |
| SSC GD \| Statistics - Measures Of Central Tendency (Part-3) \| T-SAT |
| SSC GD \| Competitive General English - Fill In The Blanks (Part-2) \| T-SAT |
| SSC GD \| International Relations : G 7 and G 21\| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Geometry - Lines , Angles & Polygons (Part-2) \| T-SAT |
| SSC GD \| Competitive General English - Spotting Errors \| T-SAT |
| SSC GD \| International Relations : QUAD Group \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Data Sufficiency \| T-SAT |
| SSC GD \| Statistics - Measures Of Dispersion (Part-2) \| T-SAT |
| SSC GD \| Statistics - Measures Of Dispersion (Part-1) \| T-SAT |
| SSC GD \| Competitive General English - Idioms And Phrases (PART-1) \| T-SAT |
| SSC GD \| International Relations - OPEC (Organization of the Petroleum Exporting Countries) \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Data Interpretation Concepts \| T-SAT |
| SSC GD \| Statistics - Measures Of Dispersion (Part-3) \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## జనరల్ స్టడీస్ ఫర్ అల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ క్లాసులు




"జ్ఞానం" వివిధ అంశాలకు సంబంధించిన భావనల సమితి. సంస్కారాన్ని పెంచుతూ బుద్ధిని వృద్ధి చేసే విద్య నేటి సమాజ రుగ్మతలకు సరైన ఔషధం. విద్యార్థికి గ్రంథాల కన్నా గురువు సాంగత్యంలో సుముపార్జించిన విద్య మాత్రమే ప్రయోజనాన్ని కలుగజేస్తుంది. పరిశోధనాత్మకంగా నిపుణులు శాస్త్ర సారాన్ని విద్యార్థులకు బోధిస్తారు. ఈ కోవలోనే అన్ని పరీక్షలకు ఒకే చోట లభ్యమయేలా కంటెంటును "జనరల్ స్టడీస్ ఫర్ అల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్" శీర్షికన నిపుణులైన బోధకుల ఆధ్వర్యంలో రూపొందించి ఔత్సాహిక విద్యార్థుల కోసం ప్రసారం చేస్తోంది టి-సాట్. ఈ కార్యక్రమాలను ఉద్యోగార్థులు అవగాహన చేసుకొని పరీక్షలలో ఉత్తీర్ణులయి ఉద్యోగాలను పొందేలా తమను తాము తీర్చిదిద్దుకోగలరు. గతవారం గైడెన్స్ క్లాసులలో సైన్స్ అండ్ టెక్నాలజీ, మధ్య భారతదేశ చరిత్ర, ప్రపంచ భౌగోళికశాస్త్రం, ఇండియా - అంతర్జాతీయ సంబంధాలు పాఠ్యాంశాలు ప్రసారమయ్యాయి.

| GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS |
|---|
| Governance (Public Administration) - ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యాలు ( పార్ట్-3) \| GS for all CE |
| Indian History (Medieval India) – Mughal Samrajyam (Part-3) \| GS for all CE \| T-SAT |
| World Geography - Solar System (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Pure Maths - Applications of Trigonometry (Part-2) \|\| General Studies for All Competitive Exams |
| Indian History (Medieval India) - Mughal Samrajyam (Part-4) \| General Studies for All CE \| T-SAT |
| World Geography - Solar System (Part-3) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Science - Physics - Waves (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Pure Maths - Trigonometry (Part-1) \|\| General Studies for All Competitive Exams |
| General Science - Physics - Waves (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Pure Maths - Trigonometry (Part-2) \|\| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Medieval India)-Sur Vamsham (సూర్ వంశం) \| General Studies for All Competitive Exams |
| World Geography - Geomorphology (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Pure Maths - Trigonometry (Part-3) \|\| General Studies for All Competitive Exams \| T-SAT |
| World Geography - Geomorphology (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Science - Physics - Sound (ధ్వని) (Part-1) \| General Studies for All Competitive Exams |
| Indian History (Medieval India) - Marata Rajyam \| General Studies for All Competitive Exams |

"ఒక లక్ష్యంతో పనిచేయడం అంటే వ్యక్తి తెలివిగా వ్యవహరించడమే" — జాన్ డ్యూయీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| General Science - Physics - Sound (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| World Geography - Climatology (P-1) (శీతోష్ణస్థితి శాస్త్రము) \| General Studies for All C.E \| T-SAT |
| Pure Maths - Trigonometry (Part-4) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Modern India) - భారతదేశంలోకి యూరోపియన్ల రాక (పార్ట్-1) \| General Studies for All CE |
| World Geography - Climatology (P-2) (శీతోష్ణస్థితి శాస్త్రము) \| General Studies for All C.E \| T-SAT |
| Indian History (Modern India) - భారతదేశంలోకి యూరోపియన్ల రాక (పార్ట్-2) \| General Studies for All CE |
| General Science - Physics - Heat (Part-1) \| General Studies for All Competitive Exams |
| Pure Maths - Permutations and Combinations (Part-1) \| General Studies for All Competitive Exams |
| General Science - Physics - Heat (Part-2) \| General Studies for All Competitive Exams |
| Indian History (Modern)- భారతదేశములో బ్రిటిష్ రాజ్యస్థాపన పరిపాలన(P-1)\| GS for All Competitive Exams |
| World Geography – Oceanography (సముద్ర శాస్త్రం) (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| Pure Maths - Permutations and Combinations (Part-2) \| General Studies for All Competitive Exams |

## చరిత్రలో ఈ రోజు జనవరి 27

- వియత్నాం యుద్ధం కాల్పుల విరమణ – 1973
- మాజీ రాష్ట్రపతి రామస్వామి వెంకట్రామన్ మరణం – 2009
- హోలోకాస్ట్ బాధితుల జ్ఞాపకార్థం అంతర్జాతీయ స్మారక దినం
- మొట్టమొదటి సారి టెలివిజన్ ను - లండన్ లో – ప్రదర్శించారు – 1926
- భారత్ లో హెలికాప్టర్ ద్వారా ఉత్తరాల రవాణాను ప్రారంభించారు – 1988
- శ్రీలంక మాజీ క్రికెటర్ చమిందా వాస్ పుట్టినరోజు - 1974


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు జనవరి 28

- టేకాఫ్‌లో స్పేస్ షటిల్ 'ఛాలెంజర్' పేలింది – 1986
- ప్రఖ్యాత భారతీయ శాస్త్రీయ సంగీత గాయకుడు పండిట్ జస్రాజ్ జననం – 1930
- కే.ఎం కారియప్ప జన్మదినం ( భారత సైన్యం యొక్క మొదటి భారత కమాండర్-ఇన్-చీఫ్) – 1899
- ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, పంజాబ్ కేసరి, లాలా లజపతి రాయ్ జననం – 1865
- వివేకానందుని ప్రబోధాలతో ప్రభావితమై సిస్టర్ నివేదిత భారత్ వచ్చింది – 1898
- భారత అణు శాస్త్రవేత్త రాజరామన్న జన్మదినం – 1925
- భారతీయ సినీ నటి శ్రుతి హాసన్ పుట్టినరోజు - 1986

### కరంట్ అఫైర్స్: తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ – డిశంబర్ 2025




కరంట్ అఫైర్స్ ను వీక్షిస్తున్న ఔత్సాహిక ఉద్యోగార్ధులు, విద్యార్ధులకు ఈ సారి డిశంబరు 2025లో హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విశేషాలను అందించడం జరిగింది. ప్రధానంగా ఉద్యోగార్ధులకు వివిధ పరీక్షలలో ఈ అంశంపై ప్రశ్నలు సంధించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సమ్మిట్ లో జరిగిన ఆర్ధిక, భౌగోళిక అంశాలు, చారిత్రకపరంగా ఎలాంటి కార్యకలాపాలు చోటు చేసుకున్నాయి మొదలైన వివరాలు ఈ కార్యక్రమంలో తెలుసుకోవచ్చు. ఇందులో పాల్గొన్న ప్రపంచ దేశాల ప్రతినిధులు, పారిశ్రామిక సంస్థలు, అధికారుల వివరాలతో పాటు వారు ఫ్యూచర్ సిటీ అయిన హైదరాబాద్ లో నెలకొల్పబోయే కార్యాలయాల గురించి తెలుకోడానికి ప్రయత్నం చేయవచ్చు. ఇంకా లక్షల కోట్ల మేర వచ్చిన పెట్టుబడుల వివరాలను కూడా తెలుసుకోవచ్చు.

## చరిత్రలో ఈ రోజు జనవరి 29

- భారతీయ వార్తాపత్రిక దినోత్సవం
- స్వాతంత్ర్య సమరయోధులు మరియు పార్లమెంటు సభ్యులు మొసలికంటి తిరుమలరావు జననం – 1901
- డాక్టర్ జార్జ్ కోయెల్హో్స్ (ఫాదర్ ఆఫ్ ఇండియన్ పీడియాట్రిక్స్) పుట్టినరోజు – 1896
- రాజ్జు భయ్యా (ఆర్ఎస్ఎస్) జయంతి – 1922
- తెలుగు సినీ గీత రచయిత వేటూరి సుందరరామ్మూర్తి పుట్టినరోజు – 1936
- అంతర్జాతీయ పజిల్స్ దినోత్సవం
- భారతీయ షూటర్, రాజ్యవర్ధన్ సింగ్ రాథోర్ పుట్టినరోజు – 1970
- వెస్టిండీస్ కు చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు ఆండీ రాబర్ట్స్ పుట్టినరోజు - 1951

"ప్రజల అవసరాలకు, ఆశయాలకు తగినట్టుగ ఉన్నదే అసలైన విద్య" – కొఠారి

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం

## ఉద్యోగాలు :

- పుదుచ్చేరి - జవహర్ లాల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ లో సీనియర్ రెసిడెంట్ పోస్టులు
- బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో అప్రెంటిస్ పోస్టులు
- ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో రిసెర్చ్ సైంటిస్ట్ పోస్టులు
- ముంబై – ఇండియన్ ఎగ్జిమ్ బ్యాంక్ లో మేనేజ్ మెంట్ ట్రెయినీ పోస్టులు
- వరంగల్ - నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రాజెక్ట్ అసిస్టెంట్ పోస్టులు
- ముంబై – ఇండియన్ ఎగ్జిమ్ బ్యాంక్ లో డిప్యూటీ మేనేజర్ పోస్టులు
- నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ లో డెవలప్మెంట్ అసిస్టెంట్ పోస్టులు
- ఇండియన్ నేవీ అకాడమీ-షార్ట్ సర్వీస్ కమిషన్ లో ఆఫీసర్ పోస్టులు
- ఇండియన్ ఆర్మీ-షార్ట్ సర్వీస్ కమిషన్(టెక్)లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ కోర్సులో పోస్టులు
- రైల్వే రిక్రూట్ మెంట్ సెల్ – సౌత్ ఈస్టర్న్ రైల్వే స్పోర్ట్స్ కోటాలో గ్రూప్-సి పోస్టులు
- ఒడిషా(భువనేశ్వర్) – నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ లో గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైనీ పోస్టులు
- న్యూఢిల్లీ – ఇండియన్ రెన్యుబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ ఏజెన్సీ లిమిటెడ్ లో అప్రెంటిస్ పోస్టులు
- కేరళ పాలక్కాడ్ – ఇన్ స్ట్రుమెంటేషన్ లిమిటెడ్ లో అప్రెంటిస్ పోస్టులు
- సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియాలో లా క్లర్క్ కమ్ రీసెర్చ్ అసోసియేట్ పోస్టులు
- తెలంగాణ జిల్లా కోర్టులల్లో ఆఫీస్ సబార్డినేట్, జూనియర్ అసిస్టెంట్, ప్రాసెస్ సర్వర్, కాపిస్ట్, ఫీల్డ్ అసిస్టెంట్, ఎగ్జామినర్, టైపిస్ట్, రికార్డ్ అసిస్టెంట్, స్టెనోగ్రాఫర్ గ్రేడ్-3 పోస్టులు
- సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు
- హైదరాబాద్ – ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీ రాజ్ లో సీనియర్ కెపాసిటీ బిల్డింగ్ కన్సల్టెంట్, కెపాసిటీ బిల్డింగ్ కన్సల్టెంట్ పోస్టులు
- స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ కోచ్ పోస్టులు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ప్రవేశాలు:

- సినిమాలో విద్యకు సంబంధించి దేశంలోనే రెండో ప్రముఖ విద్యా సంస్థ సత్యజిత్ రే ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్స్టిట్యూట్ లో మాస్టర్ డిగ్రీ ప్రవేశాలు

### ఆరోగ్యమిత్ర: ఆస్తమా, అలర్జీ, గురక సమస్యలపై అవగాహన




ఆధునిక కాలంలో పెరుగుతున్న వాతావరణం, మారుతున్న జీవన విధానం ద్వారా అలర్జీ, అస్తమా, గురక సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని సీనియర్ కన్సల్టెంట్ అలర్జీ డా. విష్ణున్ రావు వీరపనేని అన్నారు. టి-సాట్ నెట్వర్క్ నిర్వహించిన ఆరోగ్యమిత్ర ప్రత్యక్ష కార్యక్రమంలో అలర్జీ, అస్తమా గురక సమస్యలపై అవగాహన అనే అంశంపై డాక్టర్ మాట్లాడుతూ అలర్జీ, అస్తమా రావడానికి గల కారణాలు వాటిని ఎలా గుర్తించాలో తెలియజేశారు. చిన్న పిల్లల్లో ఏ వయస్సు నుండి అలర్జీ, అస్తమా మొదలవుతాయో తెలుపుతూ, ఎవరెవరికి చికిత్స అవసరమో తెలిపారు. జలుబు, అలర్జీ, అస్తమా, గురకలో కన్పించే లక్షణాల గురించి తెలియజేశారు. అలాగే నోరు తెరిచి నిద్ర పొయ్యే వాళ్ళలో వచ్చే సమస్యల గురించి వివరించారు.

## చరిత్రలో ఈ రోజు జనవరి 30

- ప్రపంచ కుష్టు నిర్మూలన దినం
- అమరవీరుల దినోత్సవం (గాంధీ హత్య -1948) – 1948
- పోస్టల్ విభాగం 'ఇ-పోస్ట్' సేవను ప్రారంభించింది – 2004
- గజనన్ రావు జోషి (సంగీతకారుడు) పుట్టినరోజు – 1911
- సి సుబ్రమణ్యం జయంతి (భారత హరిత విప్లవ పితామహుడు) – 1910
- మహాత్మా గాంధీ వర్ధంతి (నాథూరామ్ గాడ్సే మహాత్మా గాంధీని హత్య చేశాడు) – 1948
- ప్రముఖ చిత్రకారిణి అమృతా షేర్ జననం - 1913

"నైతిక విలువలకు విలువనిస్తూ, సత్ప్రవర్తనతో మెలిగే వ్యక్తి తన వైఖరులకూ, ఆదర్శాలకూ అనుకూలంగా ఎప్పుడూ నడుచుకుంటాడు" – హెర్బర్ట్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## మనోమిత్ర: పరీక్షల ముందు మనస్సు బలంగా ఉంటే – విజయం దగ్గరే




పరీక్ష కాలంలో పిల్లల మానసిక శక్తి, ఒత్తిడిని అధిగమించేలా, నియంత్రణ చేసుకునేలా, మానసిక ఒత్తిడికి లోనుకాకుండా అభ్యసన అనేది ఉండాలని క్లినికల్ సైకాలజిస్ట్ డా. వెంకటసుబ్బయ్య చెన్నంశెట్టి తెలియజేశారు. ఈ వారం టి - సాట్ నెట్వర్క్ నిర్వహించిన మనోమిత్ర కార్యక్రమంలో పరీక్షల ముందు మనస్సు బలంగా ఉంటే – విజయం దగ్గరే అనే అంశంపై సైకాలజిస్ట్ మాట్లాడుతూ పరీక్ష సమయంలో మానసిక స్థితిని అర్థం చేసుకోవడం ద్వారా విజయం వరిస్తుందని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడి, భయానికి కారణాలు ఏంటో వివరిస్తూ, పరీక్షలకు తక్కువ సమయంలో ఏ విధంగా సిద్ధం కావాలో తెలిపారు. అదేవిధంగా పరీక్షల ముందు పిల్లల్లో కనిపించే లక్షణాలు గురించి, ఏలాంటి పిల్లల్లో మానసిక సమస్య ఉంటే డాక్టర్ న్ని సంప్రదించాలో తెలియజేశారు. తల్లిదండ్రుల ఇష్టాల ద్వారా కూడా పిల్లలు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని తెలిపారు. చివరిగా పిల్లల్లో మానసిక శక్తిని ఏ విధంగా తగ్గించాలో సూచించారు.

## చరిత్రలో ఈ రోజు జనవరి 31

| |
|---|
| నెమలిని భారత జాతీయ పక్షిగా ప్రకటించారు – 1963 |
| రామ్‌చంద్ర దత్తాత్రేయ బెంద్రే (సాహిత్యం) జన్మదినం – 1896 |
| శివనాథ్ శాస్త్రి (మత మరియు సామాజిక సంస్కర్త) పుట్టినరోజు – 1847 |
| ప్రముఖ భారతీయ సినీనటి ప్రీతీ జింతా పుట్టినరోజు – 1975 |
| ప్రముఖ హిందీ నటి, గాయని సురయ్యా మరణం – 2004 |
| దక్షిణ భారతదేశానికి చెందిన సుప్రసిద్ధ హాస్యనటుడు మరియు రంగస్థల నటుడు నగేష్ మరణం - 2009 |

"తత్త్వశాస్త్రం, విద్య నాణేనికి చెందిన బొమ్మ, బొరుసుల వంటివి" – రాస్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...



## రైతుమిత్ర: రైతు ఉత్పత్తిదారుల సంఘాలు – లాభాలు

ఎఫ్. పి. ఓ ద్వారా పొందే ప్రయోజనాల గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డా. బి. రాజ మధు శేఖర్ ఈ వారం టి - సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొని రైతు ఉత్పత్తిదారుల సంఘాలు - లాభాలు అనే అంశంపై మాట్లాడుతూ ఎఫ్. పి. ఓ సహకార విలువల గురించి తెలిపారు. అలాగే ఎఫ్. పి. ఓ లోని సంఘంలో రైతులు చేరేందుకు ఉండవలసిన అర్హత, ఎంత మంది సభ్యులు ఉండాలి, పరిపాలన గురించి వివరించారు. ఎఫ్. పి. ఓ ఏర్పాటుకు దోహదపడే సంస్థలు, కేంద్ర-రాష్ట్ర నుండి పొందే ప్రయోజనాల గురించి తెలిపారు. అదేవిధంగా ఎఫ్. పి. ఓ సరిగ్గా పని చేయకపోవడానికి ఉన్న కారణాలను వివరిస్తూ, ఎఫ్. పి. ఓ నుండి పొందే లాభాల గురించి రైతులకు సలహాలు, సూచనలు అందించారు.

## చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 01

- భారతీయ తపాలా బీమా దినం – 1884
- అమెరికా స్పేస్ షటిల్ కొలంబియా దుర్ఘటనలో భారత సంతతికి చెందిన కల్పనా చావ్లా మరణం – 2003
- భారత తీర రక్షక దళం రోజు – 1977
- ఆక్స్ ఫోర్డ్ ఇంగ్లీష్ డిక్షనరీ యొక్క మొదటి ఎడిషన్ ప్రచురించబడింది – 1884
- ప్రముఖ తెలుగు సినిమా హాస్య నటుడు బ్రహ్మానందం పుట్టినరోజు – 1956
- భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు అజయ్ జడేజా పుట్టినరోజు – 1971
- థామస్ అల్వా ఎడిసన్ అమెరికాలోని న్యూజెర్సీలో సినిమాలు తీయడానికి మొదటి ఫిల్మ్ స్టూడియోను ప్రారంభించాడు – 1893
- యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా స్థాపించబడింది - 1964

"జ్ఞానం అనేది సాక్ష్యం నుండి అనుమతిని తెలియజేస్తుంది" – జాన్ డ్యూయీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

## వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

ఫిబ్రవరి 02nd Rythumithra

04:00PM – 05:00PM

ఫిబ్రవరి 02 నుంచి ఫిబ్రవరి 08 వరకు TG EDCET 2026

06:00AM – 07:00AM

07:00AM – 08:00AM

ఫిబ్రవరి 04th Saagu Chattalu

04:00PM – 05:00PM

ఫిబ్రవరి 05th MANO MITHRA

04:00PM – 05:00PM

ఫిబ్రవరి 06th Aarogya Mithra

04:00PM – 05:00PM

ఫిబ్రవరి 07th Vyavasayam

04:00PM – 05:00PM

ఫిబ్రవరి 08th Spoorthy

11:00AM – 12:00PM



"అభ్యసనం అనేది పునర్బలనం చెందిన ఆచరణవలన ప్రవర్తనా రీతిలో ఏర్పడే దాదాపు శాశ్వతమైన మార్పు" – డిసెకో అండ్ క్రాఫర్డ్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| జనవరి 27th Horticulture<br>04:00PM – 05:00PM<br><br>ఫిబ్రవరి 02 నుంచి ఫిబ్రవరి 08 వరకు<br>VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM<br><br>ఫిబ్రవరి 02 నుంచి ఫిబ్రవరి 08 వరకు<br>OSMANIA UNIVERSITY<br>08:30AM – 10:00AM<br><br>ఫిబ్రవరి 02 నుంచి ఫిబ్రవరి 08 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM<br>03:00PM – 04:00PM | ఫిబ్రవరి 02 నుంచి ఫిబ్రవరి 08 వరకు SSC CONSTABLE GD<br>05:00AM – 05:30AM<br>05:30AM – 06:00AM<br>06:00AM – 06:30AM<br>06:30AM – 07:00AM<br><br>ఫిబ్రవరి 02 నుంచి ఫిబ్రవరి 08 వరకు TG EAPCET 2026<br>07:00AM – 08:00AM<br>08:00AM – 09:00AM<br><br>ఫిబ్రవరి 02 నుంచి ఫిబ్రవరి 08 వరకు SIET 09:30AM - 10:00AM<br>10:00AM - 10:30AM 12:00PM - 12:30PM<br>01:30PM - 02:00PM<br>02:00PM - 02:30PM<br>03:00PM - 03:30PM<br>03:45PM - 04:15PM<br><br>ఫిబ్రవరి 08th<br>AAROGYAMITHRA 11:00AM - 12:00PM<br>MANOMITHRA 12:00PM – 01:00PM |



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| ఫిబ్రవరి 02 నుంచి ఫిబ్రవరి 08 వరకు | ఫిబ్రవరి 08th MANOMITHRA |
| CURRENT AFFAIRS | 12:00PM – 01:00PM |
| 01:30PM – 02:00PM | ఫిబ్రవరి 02 నుంచి ఫిబ్రవరి 08 వరకు DR. BROAU |
| ఫిబ్రవరి 02 నుంచి ఫిబ్రవరి 08 వరకు | 12:30PM – 01:30PM |
| DR. BRAOU | ఫిబ్రవరి 02 నుంచి ఫిబ్రవరి 08 వరకు CURRENT AFFAIRS |
| 02:00PM – 03:00PM | 03:10PM – 03:35PM |
| ఫిబ్రవరి 02 నుంచి ఫిబ్రవరి 08 వరకు | ఫిబ్రవరి 02 నుంచి ఫిబ్రవరి 08 వరకు GS FOR ALL COMPETITIVE EXAMS |
| SSC CONSTABLE GD | 05:00PM - 05:30PM |
| 05:00PM – 05:30PM | 05:30PM - 06:00PM |
| 05:30PM – 06:00PM | 09:00PM - 09:30PM |
| 06:00PM – 06:30PM | 09:30PM - 10:00PM |
| 06:30PM – 07:00PM | ఫిబ్రవరి 02 నుంచి ఫిబ్రవరి 08 వరకు OSMANIA UNIVERSITY |
| ఫిబ్రవరి 02 నుంచి ఫిబ్రవరి 08 వరకు | 10:00PM – 11:30PM |
| TG EAPCET 2026 | ఫిబ్రవరి 02nd Spoorthy |
| 07:00PM – 08:00PM | 07:00PM – 08:00PM |
| 08:00PM – 09:00PM | ఫిబ్రవరి 02 నుంచి ఫిబ్రవరి 08 వరకు TG EDCET 2026 |
| | 08:00PM – 09:00PM 09:00PM – 10:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live

YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork

LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork

Follow us on X https://www.x.com/tsatnetwork

SUBSCRIBE NOW

GET IT ON Google Play

DOWNLOAD ON THE App Store

Sri BODANAPALLY VENUGOPAL REDDY, CEO, T-SAT Network, Department of IT E&C, Government of Telangana State

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET